

ఆదోనిలో గణనాథులను నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు



ఆదోనిలో గణనాథుడి నిమజ్జనం



కర్నూలులో నిమజ్జనం

గణపతి బప్పా మోరియా..

- ఆదోనిలో ఆధ్యాత్మిక శోభ
- ఎల్లెల్సీ వద్దకు భారీగా చేరుకున్న భక్తులు
- ఘనంగా వినాయక నిమజ్జనం
- పోలీసుల భారీ బందోబస్తు

ఆదోని/అగ్రికల్చర్/రూరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఐదు రోజుల పాటు విశేష పూజలందుకున్న బొజ్జ గణపయ్యల నిమజ్జనం ఆదివారం కోలాహలంగా సాగింది. వందలాది వినాయకులు గంగమ్మ ఒడికి చేరారు. ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం 9:30 గంటలకు విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడి పూజలు అందుకొని శోభా యాత్రతో నిమజ్జనం కార్యక్రమం ప్రారంభమైంది. ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, డాక్టర్ మధుసూదన్, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, మాజీ ఎమ్మెల్యేలు మీనాక్షి నాయుడు, సాయి ప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకుడు మదిరె భాస్కర్‌రెడ్డి, జనసేన ఇన్‌చార్జి మల్లప్ప, వీహెచ్‌పీ అధ్యక్షుడు ఎగ్గాటి ప్రతాప్, ఉత్సవ కమిటీ సభ్యులు విట్టా రమేష్, బసవన్నగౌడ్, కునిగిరి నీలకంఠ, శ్రీకాంత్‌రెడ్డి, గుడిసె కృష్ణమ్మ, దేవిశెట్టి ప్రకాష్, తెలుగు యువత నాయకులు మారుతినాయుడు, వెంకటేష్‌చౌదరి తో పాటు పలువురు పూజలు చేశారు. శ్రీనివాస భవన్ వద్ద ధ్వజారోహణ చేసి ఎల్ఎల్‌సీ కాలువకు గణనాథులను తరలించారు. వాడవాడలా కొలువుదీరిన విఘ్నేశ్వరులు నిమజ్జనానికి బయలుదేరడంతో నిర్వాహకులు ఏర్పాటుచేసిన భారీ డీజేలు, ఎల్ఈడీలు మధ్య నృత్యం చేస్తూ గణనాథుడికి బైబై చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో పోలీసులు చేపట్టిన పటిష్ట బందోబస్తుతో గణేశ్ నిమజ్జనం చేశారు.

పోటాపోటీగా లడ్డూ వేలం

విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడి లడ్డూ వేలం పాట పోటాపోటీగా సాగింది. మొదట రూ.10వేలతో ప్రారంభమై పోటాపోటీగా లడ్డూ దక్కించుకునేందుకు రాజకీయ నాయకులు పోటీ పడ్డారు. చివరకు కూటమి నాయకులు సి.మారుతినాయుడు, జనసేన మల్లప్ప, టీడీపీ నాయకుడు సూర్యనారాయణ కలిసి రూ.3.60 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. గణనాథుడి ముందు ఏర్పాటుచేసిన హుండీని రూ.1.16 లక్షలకు ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ వేలంలో దక్కించుకున్నారు.

● భీమాస్ కూడలిలో విట్టా రమేష్, ప్రకాష్‌తో పాటు మరి కొంతమంది భక్తులకు అల్పాహారాన్ని మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అందించారు. శ్రీనివాస భవన్ కూడలిలో బద్రిస్వామి జ్ఞాపకార్థం మజ్జిగ, తాగునీటిని అందించారు.



ప్యాలకుర్తిలో వినాయకుల ఊరేగింపు

● ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటిస్తూ నిమజ్జన బందోబస్తును పర్యవేక్షించారు. ఎల్ఎల్‌సీ కాలువ దగ్గర ఏర్పాట్లను పరిశీలించారు. గణనాథులను త్వరగా నిమజ్జనానికి తరలించాలంటూ సీఐలకు సూచనలు చేస్తూ ముందుకు సాగారు.



ఆదోనిలో నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్తున్న వినాయకుడు



ఆదోనిలో డ్యాన్స్ చేస్తున్న యువతులు



ఆదోని: ఎల్ఎల్‌సీ కాలువ దగ్గర వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు

నాణ్యమైన ఉల్లిని తీసుకురండి

- దళారులను నమ్మి మోసపోవద్దు
- జాయింట్ కలెక్టర్ నవ్య



రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవ్య

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన ధరను అందుకునేందుకు రైతులు నాణ్యమైన ఉల్లిని కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకురావాలని జేసీ నవ్య పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డులో అమ్మకానికి తెచ్చిన ఉల్లి రైతులతో జేసీ మాట్లాడారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు అవగాహనతో పంటల సాగు చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలతో ఖర్చులు తగ్గించుకుని అధిక ఉత్పత్తులు సాధించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం రానివ్వమని భరోసా ఇచ్చారు. సోమవారం నుంచి కర్నూలు మార్కెట్ యార్డులో నాణ్యమైన ఉల్లికి క్వింటానికి రూ.1,200 చెల్లించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి, ఏడీఎం నారాయణమూర్తి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటే శ్వర్లు, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, శివన్న, నాగేష్, అకౌంటెంట్లు కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

- ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ



కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ అన్నారు. ఆదివారం ఆయన నగరంలో విలేకరులతో మాట్లాడారు. మీప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ కనిపిస్తే ప్రతి తల్లి దీన్ని గమనించాలని, వెంటనే టోల్ ఫ్రీనెంబర్ 1972కు ఫోన్ చేయాలన్నారు. ఇందుకు ప్రతి తల్లి బాధ్యత తీసుకోవాలన్నారు. ఇటీవల ఆపరేషన్ సేవ్ క్యాంపస్ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల సరిహద్దులో ఉన్న పొగాకు ఉత్పత్తుల, షాపులపై నిఘా పెట్టామన్నారు. ఆపరేషన్ సేవ్ పేరుతో25వేల విద్యాసంస్థల్లో పొగాకు, నికొటిన్, ఇతర డ్రగ్స్ అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సమష్టి కృషితోనే డ్రగ్సను పారదోలుతామన్నారు. ఈగల్ టీం గంజాయి స్మగ్లర్ల ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు కృషి చేసినందుకు నేషనల్ హెల్త్ మిషన్ నుంచి ప్రశంసలు అందాయన్నారు.

భూగర్భ జలవనరుల శాఖ డీడీగా సన్నన్న

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా కే.సన్నన్నను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటిదాకా డీడీగా పనిచేసిన శ్రీనివాసరావు ఆదివారం పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో నంద్యాల ఎస్సార్బీసీ భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సన్నన్నను నియమించారు. సోమవారం ఆయన విధుల్లో చేరనున్నట్లు ఆ శాఖ అధికార వర్గాలు తెలిపాయి.

ప్రజాధనం... తుప్పుపడుతోంది

- ఆదోనిలో రూ.33 కోట్లతో మెగా షాపింగ్ కాంప్లెక్స్
- వ్యాపారుల 'గుడ్ విల్' డబ్బుతో నిర్మాణానికి శ్రీకారం
- పునాదులతో ఆపేసిన వైనం
- 'తుప్పు'పడుతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు
- పాలకుల నిర్లక్ష్యం.. ప్రజలు, వ్యాపారులకు శాపం

అభివృద్ధే లక్ష్యం అంటూ గొప్పలు చెప్పే పాలకుల మాటలు నీటి మూటలవుతున్నాయి. వారి నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం కారణంగా ప్రజాధనం 'తుప్పు'పడుతోంది. ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో రూ.కోట్లు ప్రజా ధనంతో చేపట్టిన వివిధ నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయాయి. ఎండలకు ఎండుతూ.. వర్షాలకు తడిసిపోతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు నాణ్యత దెబ్బతిని పటుత్వం కోల్పోతున్నాయి. ఇందుకు నిదర్శనం ఆదోని పట్టణంలో రూ.33 కోట్లతో చేపట్టిన 'మెగా షాపింగ్ కాంప్లెక్స్'. రాయలసీమలోనే అతిపెద్ద మున్సిపల్ షాపింగ్ కాంపెక్స్ అది. పట్టణానికే ఐకానిక్‌గా నిలుస్తోంది. ప్రతి పైసా వ్యాపారులు 'గుడ్ విల్' రూపంలో చెల్లించే డబ్బే. ఏడాదిన్నరగా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇనుప కడ్డీలు తుప్పు పడుతున్నాయి. అందుకు ఎవరిది తప్పు..? అప్పులు చేసి గుడ్ విల్ చెల్లించిన వ్యాపారులు వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా నష్టపోతున్నారు. అదే క్రమంలో అద్దె రూపంలో మున్సిపాలిటీ ఏడాదికి రూ.7-8 కోట్లకు పైగా నష్టపోతున్న తీరుపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

వివరాలు 5వ పేజీలో



ఆదోనిలో అసంపూర్తిగా ఆగిపోయిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్

శ్రీశైలంలో ముమ్మరంగా విద్యుదుత్పత్తి

డ్యాంలో నీటినిల్వ సామర్థ్యం 202 టీఎంసీలు

శ్రీశైలం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో గడిచిన 24 గంటల్లో 32.135 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. శ్రీశైలం డ్యాంకు వరద పెరగడంతో జలాశయం ఇంజనీర్లు ఆదివారం సాయంత్రానికి 10గేట్లను ఒక్కొక్కటి పది అడుగుల ఎత్తు మేర ఎత్తి నీటిని విడుదల చేశారు. జలాశయం స్పిల్‌వే గుండా 2,69,730 క్యూసెక్కులు సాగర్‌కు సాగనంపుతున్నారు. శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882 అడుగులుగా ఉండగా, నీటినిల్వ సామర్థ్యం 202టీఎంసీలుగా నమోదైంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల స్పిల్‌వే, విద్యుత్ ఉత్పత్తి, సుంకేసుల నుంచి మొత్తం 2,60,020 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుందన్నారు. వరదతో శ్రీశైలం డ్యాం జలకళను సంతరించుకుంది.



శ్రీశైలం డ్యాం నుంచి 10 గేట్ల ద్వారా నీటి విడుదల

నేటి నుంచి ఉల్లి కొనుగోలు ప్రారంభం

- కలెక్టర్ రంజిత్ బాషా



కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో సోమవారం నుంచి ఉల్లి కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఆదివారం మార్కెటింగ్, హార్టికల్చర్, మార్క్‌ఫెడ్, కర్నూలు మార్కెట్ యార్డు సెక్రటరీతో ఉల్లి కొనుగోలు అంశంపై కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటం ఉల్లికి రూ.1,200 చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. అధికారులంతా సమన్వయంతో కమిటీలుగా ఏర్పడి ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉల్లి కొనుగోలు ప్రారంభించాలని స్పష్టంచేశారు. మార్కెట్ యార్డులో ప్రస్తుతం ఎంత ఉల్లి ఉంది, సోమ, మంగళవారానికి ఎంత రావచ్చని కలెక్టర్ మార్కెట్ యార్డు సెక్రటరీ జయలక్ష్మితో ఆరాతీశారు. ప్రస్తుతం 110 క్వింటాళ్లు మాత్రమే యార్డులో అమ్మకానికి రైతులు తెచ్చారని, సోమవారం 1,200 నుంచి 1,500 క్వింటాళ్ల ఉల్లి మార్కెట్ యార్డుకు రావచ్చని ఆమె కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో జేసీ డా.బి.నవ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్క్‌ఫెడ్ డీఎం రాజు, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి ఉన్నారు.

'ఆత్మ' పీడీగా వరలక్ష్మి

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వరలక్ష్మిని జిల్లా వ్యవసాయ శాఖ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమిస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటి దాకా ఆత్మ పీడీగా ఉన్న రత్నప్రసాద్ ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడు తూ రైతులకు పంట సాగులో అవసరమైన సాంకేతిక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తామని అన్నారు. పంటలకు వ్యాపించే తెగుళ్ల, క్రిమి కీటకాలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షేత్రస్థాయికి వెళ్లి తెలియజేస్తామని స్పష్టం చేశారు.

'సీమ' కళాకారులకు ప్రోత్సాహకాలు

- తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీజీవీ కళాక్షేత్రానికి స్థానం

అరుదైన గౌరవం

- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

5

ప్రజాధనం.. తుప్పు పడుతోంది


ప్రమాదకరంగా మారిన పునాది గుంతలు

కర్నూలు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ముంబైగా ఘనకీర్తి సొంత చేసుకున్న ఆదోని పురపాలక సంఘానికి 160ఏళ్ల చరిత్ర ఉంది. ప్రజా ప్రతినిధుల రాజకీయ స్వార్థం.. స్వలాభాపేక్షే తప్పా ప్రజా సంక్షేమం, పట్టణ పురోగతి పట్టించుకోడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వ నిధులు తీసుకురాకపోగా.. వ్యాపారుల 'గుడ్ విల్' డబ్బు రూ.33కోట్లతో చేపట్టిన మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు ఏడాదిన్నరగా పునాదుల్లో (ఫౌండేషన్ ఫూటింగ్) ఆగిపోయినా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. ఫలితంగా పిల్లర్ల నిర్మాణాల కోసం వినియోగించిన ఇనుప కడ్డీలు (స్టీల్) ఎండలకు ఎండుతూ.. వానాలకు నానుతూ నాణ్యత దెబ్బతింటుంది.

1.69 ఎకరాల విస్తీర్ణంలో..

పట్టణ నడిబొడ్డున ఉన్న పాతబస్టాండ్, రిక్రియేషన్ క్లబ్‌కు చెందిన 1.69ఎకరాల విస్తీర్ణంలో మెగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి వైసీపీ హయాంలో శ్రీకారం చుట్టారు. 366షాపులు, మూడు అంతస్తులతో నిర్మించే ఈషాపింగ్ కాంప్లెక్స్ రాయలసీమ మున్సి పాలిటీల్లో అతిపెద్దదని, పట్టణానికి 'ఐకానిక్' కాబోతుందని అంటున్నారు. ఒక్క పైసా కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. షాపులను బహిరంగ వేలం వేయడం ద్వారా వచ్చే 'గుడ్ విల్' డబ్బుతో నిర్మిణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. అంచనా వ్యయం రూ.33కోట్లు ప్రజల నుంచి వచ్చేది. 2022 సెప్టంబరులో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కాంట్రాక్టర్ రాజేంద్రప్రసాద్ టెండరు విలువ రూ.27.89కోట్లకు పనులు దక్కించుకొని ఒప్పందం చేసుకున్నారు.

2023లో ప్రారంభించారు.. 2024లో ఆపేశారు..

2023 సెప్టెంబరులో పనులు చేపట్టారు. మూడు అంతస్తులు, నాలుగు బ్లాకుల్లో నిర్మించే ఈషాపింగ్ కాంప్లెక్స్ తొలి అంతుస్తులోని దాదాపు 76 షాపులు బహిరంగ వేలం నిర్వహిస్తే.. సుమారు రూ.16కోట్లు వరకు గుడ్ విల్ వచ్చింది. అందులో 25శాతం అంటే రూ.4కోట్లు వరకు వేలంలో షాపులు దక్కించుకున్న వ్యాపారులు చెల్లించారు. పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్ దాదాపు రూ.2.80 కోట్లు పనుల చేశారు. విద్యుత్ హెచ్‌టీ లైన్, ఎల్‌టీ లైన స్తంభాలు, తీగలు పనులకు అడ్డంగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే తప్పా పనులు చేయలేనని 2024 జూన్ 11న కాంట్రాక్టర్ లేఖ రాసి పనులు ఆపేశారు. అదే సమయంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం 25శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పనులు ఆపేయాలని జీవో ఇవ్వడంతో పునాదులతోనే ఆగిపోయింది.

మామూళ్ల కోసమేనా..?

ఆదోని ఎమ్మెల్యేగా పోటీ చేసిన బీజేపీ నుంచి కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి విజయం సాధించారు. వైసీపీ మున్సిపల్ పాలకవర్గం ఉండడంతో రాజకీయ జోక్యం కారణంగా ఏడాదిన్నరగా పునాదుల్లోనే ఆగిపోయింది. మాముళ్ల కోసమే ముఖ్య ప్రజాప్రతినిధి ఒకరు పనులు ఆపేశారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ పనులు ప్రారంభంలో అప్పటి ముఖ్య ప్రజాప్రతినిధికి భారీగా మాముళ్లు ముట్టాయని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు మొదలు పెట్టేందుకు అనుమతుల కోసం భారీగా డబ్బులు చేతులు మారాయనే ఆరోపణలు ఉన్నాయి.

కోర్టును ఆశ్రయించిన కాంట్రాక్టర్

బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించారు. ఈ పనులకు 8వారాల్లోగా బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. బిల్లులు చెల్లిస్తే కాంట్రాక్టరు ఆ డబ్బు తీసుకొని పనులు మొదలు పెట్టారనే కారణంతో ఇంజనీర్లు బిల్లులు చెల్లిండం లేదనే పలువురు పేర్కొంటున్నారు. ప్రజల గుడ్ విల్ డబ్బుతో నిర్మించే ఈ నిర్మాణానికి 25 శాతం జీవో వర్తించదని మున్సిపల్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. పనులు మొదలు పెట్టమని ప్రభుత్వం ఆదేశించినా ఆదిశగా చర్యలు శూన్యం. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి అసంపూర్తిగా ఆపేసిన షాపింగ్ కాంప్లెక్స్ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కాగా వేలలో షాపులు దక్కించుకొని గుడ్‌విల్ చెల్లించిన వ్యాపారులు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా నష్టపోతు న్నామని, తక్షణమే పనులు మొదలు పెట్టాలని కోరుతున్నారు. ఈ కాంప్లెక్స్ పూర్తయితే అద్దె రూపేణ మున్సిపాలిటీకి ఏడాదికి రూ.7-8 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

కాంట్రాక్టరుకు నోటీస్‌లు జారీ చేశాం

మెగా షాపింగ్ కాంప్లెక్స్ పనులు మొదలు పెట్టమని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తక్షణమే పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు నోటీసు జారీచేశాం. బిల్లుల కోసం ఆయన న్యాయస్థానం ఆశ్రయిస్తే, చేసిన పనులకు బిల్లులు చెల్లించమని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. త్వరలోనే పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

● కృష్ణ, మున్సిపల్ కమిషనర్, ఆదోని


తుప్పుపడుతున్న ఇనుప కడ్డీలు

తుప్పు పడుతున్న పిల్లర్ల ఇనుప కడ్డీలు

మూడు అంతస్తులు, నాలుగు బ్లాకుల్లో నిర్మించే ఆ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా పునాదులు తీసి పిల్లర్లు నిర్మించారు. ఫౌండేషన్ ఫూటింగ్ స్థాయిలో పనులు ఆపేయడం, పిల్లర్లపైన దాదాపు 10-15అడుగుల ఎత్తు వరకు ఇనుక కడ్డీలు (స్టీల్) సెంట్రింగ్ పనులు చేసి వదిలేశారు. ఏడాదిన్నర కాలంగా ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఎండలకు ఎండుతూ, వర్షాలకు తుడుస్తూ స్టీల్ తుప్పు పట్టి నాణ్యత దెబ్బతినే ప్రమాదం లేకపోలేదని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. తుప్పు పట్టిన ఆ ఇనుప కడ్డీలనే ఉపయోగించి పిల్లర్లు, వాటిపై మూడు అంతస్తులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం సాధ్యమేనా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. చెన్నైకు చెందిన ట్రిపుల్ ఐటీ కళాశాల నిపుణులతో 'లోడ్ బేరింగ్ కెపాసిటీ' తనిఖీ, పరీక్షలు చేయించి, వారి సూచనల మేరకు నిర్మాణాలు పునఃప్రారంభించాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురి మృతి

● నంద్యాల జిల్లాలో ముగ్గురు, కర్నూలు జిల్లాలో ఒకరు

ఆళ్లగడ్డ/బనగానపల్లె/నంద్యాల రూరల్/సి.బెళగల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారు. నంద్యాల జిల్లాలో ముగ్గురు మృతి చెందగా.. కర్నూలు జిల్లాలో ఒకరు మృతి చెందారు.

ఆళ్లగడ్డలో క్రేన్ కింద పడి..

ఆళ్లగడ్డ పట్టణంలోని పీవీఎస్ గోడౌన్ వద్ద ఆదివారం చోటుచేసుకున్నట్లు టౌన్ ఎస్‌ఐ నగీనా తెలిపారు. వివరాలు.. దొర్నిపాడు మండలం కొండాపురం గ్రామానికి చెందిన నాగిరెడ్డి(50) ఆళ్లగడ్డలో నివాసముంటూ గోడౌన్ వాచ్ మెన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. విధులకు వెళ్తుండగా పీవీఎస్ గోడౌన్ వద్ద ప్రమాదవశాత్తు క్రేన్ టైర్ల కింద పడిపోయాడు. ఇది గమనించని క్రైన్ డ్రైవర్ అలాగే ముందుకు కదలడంతో నాగిరెడ్డి అక్కడికక్కడే మరణించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బనగానపల్లె మండలంలో బైక్‌ను ఢీకొన్న కారు

బనగానపల్లె మండలంలో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన పండ్లాపురం సమీపంలోని సుద్ద ఫ్యాక్టరీ వద్ద ఆదివారం చోటుచేసుకున్నట్లు నందివర్గం ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. వివరాలు.. బనగానపల్లె మండలం పెద్దరాజుపాలెంకి చెందిన బోయరఘునాథ్ (18) కుటుంబ సభ్యులు పాణ్యం మండలం ఆలమూరులో నివాసం ఉంటున్నారు. బనగానపల్లె నుంచి బైక్‌పై ఆలమూరుకు వెళ్తుండగా పండ్లాపురం సమీపంలోని సుద్ద ఫ్యాక్టరీ వద్ద కారు ఢీకొనడంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నంద్యాలలో గుర్తు తెలియని వ్యక్తి..

నంద్యాల పట్టణంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందారు. ట్రాఫిక్ సీఐ మల్లికార్జునగుప్తా తెలిపిన వివరాలివీ.. నూనెపల్లె ఫ్లైఓవర్ కింద శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వివరాల కోసం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ట్రాఫిక్ సీఐ సూచించారు.

సి.బెళగల్ మండలంలో బుక్‌కీపర్..

సి.బెళగల్ మండలంలోని పోలకల్లు గ్రామానికి చెందిన బుక్ కీపర్ అరుణమ్మ అనే మహిళ రోడ్డు ప్రమాదం లో ఆదివారం మృతి చెందింది. పోలకల్లు నుంచి భర్త వెంకటేశ్వర్‌రెడ్డి కలిసి కర్నూలుకు వస్తుండగా మార్గమధ్యంలో పెద్దపాడు దగ్గర కారు ఢీకొట్టింది. అరుణమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, భర్త తీవ్రంగా గాయాలు కాగా చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నాగలాపురం ఎస్‌ఐ శరత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

● ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరిక


పాత్రికేయులతో మాట్లాడుతున్న డీఎస్పీ రామాంజి నాయక్

వెలుగోడు 31 (ఆంధ్రజ్యోతి): వెలుగోడులో గత మూడు రోజుల నుంచి వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, సోషల్ మీడియా లో అలాగే అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరించారు. వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా వచ్చిన సమస్యలను జిల్లా అధికారులు సర్దుబాటు చేశారని అన్నారు. ప్రస్తుతం వెలుగోడులో ప్రశాంత వాతవరణం నెలకొందన్నారు. ఎవరూ ఆవేశాలకు గురి కావొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రతి కులమతాలను గౌరవిస్తూ కలసి మెలసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సురేశ్ పాల్గొన్నారు.

నేడు సీపీఎస్ ఉద్యోగుల 'చలో విజయవాడ'

విజయవాడ (గాంధీనగర్), ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 'చలో విజయవాడ' చేపడుతున్నట్లు ఏపీసీపీఎస్‌ఈఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరుకొండ సతీష్, సీఎం.దాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఉద్యోగులకు వారు పిలుపునిచ్చారు.

డీఏ బకాయిలు విడుదల చేయాలి

అమరావతి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం నాటికి ఉపాధ్యాయులకు డీఏ బకాయిలు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షుడు వంటేరు శ్రీనివాసరెడ్డి కోరారు. పీఆర్‌సీ కమిటీని నియమించకపోవడం, కనీసం ఐఆర్ ప్రకటించకపోవడం పట్ల ఉపాధ్యాయ వర్గాలు నిరాశలో ఉన్నాయన్నారు.

పీసీబీలో సీనియర్ ఇంజనీర్ల పదోన్నతులకు లైన్‌క్లియర్

అమరావతి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)లో ఆరుగురు సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ల పదోన్నతులకు లైన్ క్లియర్ అయ్యింది. శంకర్ నాయక్, శాస్త్రి, నరేంద్రబాబు, సాయినాథ్, మహేశ్వరరావు, శ్రీదేవిలకు చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్లుగా ప్రమోషన్ ఇచ్చేందుకు శాఖాపరమైన పదోన్నతుల కమిటీ సిఫారసు చేసింది. ఈ మేరకు డీపీసీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.

నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలి

విజయవాడ (గాంధీనగర్), ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఈ నెలాఖరుకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఎండీ.జానీపాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

వ్యక్తిపై దాడి.. నలుగురిపై కేసు నమోదు

కొలిమిగుండ్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మధనంతపురం గ్రామానికి చెందిన సంధ్యగణేష్ అనే వ్యక్తిపై దాడి ఘటనలో అదే గ్రామానికి చెందిన నలుగురిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు. పాత కక్షలు మనసులో పెట్టుకొని గణేష్‌పై నాగిరి రమేష్, రాకేష్, శ్రీనాథ్, చిన్నకంబగిరి రాముడు అనే వ్యక్తులు దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కౌలు రైతు మృతి

దొర్నిపాడు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన కౌలు రైతు శ్రీనివాసరెడ్డి (56) అనే రైతు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబీకులు తెలిపిన వివరాలు.. పదేళ్లుగా పొలాలు కౌలుకు తీసుకొని మినుము తదితర పంటలు సాగు చేసుకుంటూ ఉండేవాడు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువై మినుము పంటలో నీరు చేరడంతో పంట దెబ్బతింది. మనస్థాపానికి గురై గుండెనొప్పితో మినుము పొలం వద్దే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. టీడీపీ నాయకులు చవ్వ శివకుమార్‌రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు నాగలింగేశ్వర్‌రెడ్డి, సహకార సంఘ సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరమ్మ, పవన్‌కుమార్‌రెడ్డి, అంకిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

'సీమ' కళాకారులకు ప్రోత్సాహకాలు

● తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీజీవీ కళాక్షేత్రానికి స్థానం అరుదైన గౌరవం ● రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్


టీజీ వెంకటేశ్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ కళాకారులకు తగిన ప్రోత్సాహకాలు కల్పిస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఏకపాత్రాభినయ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం, శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు కొనసాగిన 24గంటల నిర్విరామ పోటీలు, ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను, టీజీవీ కళాక్షేత్రం నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో టీజీవీ కళాక్షేత్రం స్థానం పొందడం అరుదైన గౌరవంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తంచేశారు. ఇటీవల కళాకారులకు ఆదరణ తగ్గిపోతోందని, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా కళాకారులకు ప్రోత్సాహమిస్తామని టీజీ వెంకటేశ్ అన్నారు. కళాకారులకు ఏ అవసరం వచ్చినా టీజీవీ కళాక్షేత్రం ఆదుకుంటుందన్నారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబుయ్య మాట్లాడుతూ టీజీవీ కళాక్షేత్రంలో మూడురోజుల పాటూ ఏర్పాటుచేసిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో చివరి రెండు రోజులూ స్ఫూర్తిదాయకంగా సాగాయని అన్నారు. 24 గంటల పాటూ కళాకారులు నిర్విరామంగా ఏకపాత్రాభినయ పోటీల్లో పాల్గొనడం దేశ రంగస్థల చరిత్రలో మరిచిపోలేని ఘట్టమని అన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఉన్న 21 దేశాలతోపాటూ, దేశంలోని అన్నిరాష్ట్రాల్లో తమ సంస్థ పనిచేస్తోందని అన్నారు. తెలుగు వారు ఏ రికార్డు సృష్టించిన తమ సంస్థ గుర్తించి ప్రోత్సహిస్తోందని, ఇప్పటివరకు వివిధ అంశాల్లో 123 రికార్డులను ప్రకటించగా, టీజీవీ కళాక్షేత్రంలోని నాటక ప్రదర్శనలు 124వ రికార్డుగా తమ సంస్థలో నమోదైందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ రికార్డ్స్ ధ్రువీకరణపత్రం, మెడల్‌లను ఆయన అందజేశారు. ఈ ప్రదర్శనల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన 81 మంది రంగస్థల కళాకారులు వివిధ పాత్రల్లో అభినయించి మెప్పించారు. డీఈవో శామ్యూల్ పాల్ మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించడం, విద్యార్థులకు బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. టీజీ వెంకటేశ్, డీఈఓ శామ్యూల్, నాటక పోటీల న్యాయ నిర్ణేతలు జానకి రామ్, ధర్మారావులను, వ్యాసరచన పోటీల న్యాయనిర్ణేతలు డాక్టర్ ఎం. హరికిషన్, డాక్టర్ కర్నాటి చంద్రమౌళిలను, నాటక, వ్యాసరచన పోటీల విజేతలను నగదు బహుమతులు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్లు పీపీ గురుమూర్తి, పి. రాజారత్నం, కేవీ రమణ, కదిరి రమేశ్, జీవీ శ్రీనివాసరెడ్డి, గాండ్ల లక్ష్మన్నలతోపాటూ కళాక్షేత్రం కార్యదర్శి సి. యాగంటీశ్వరప్ప, కోశాధికారని కె. రామస్వామి, ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మొదటి మూడు బహుమతులు

పత్తికొండకు చెందిన సి.రవికుమార్ చింతామణి నాటకంలో బిల్వమం గళుడు పాత్రవేసి మొదటి స్థానంలో నిలవడంతో రూ.5 వేలు అందజే శారు. మెట్టపల్లికి చెందిన సి.మద్దిలేటి సత్యహరిశ్చంద్ర(వారణాసి) పాత్ర వేసి రెండో స్థానంలో నిలవడంతో రూ.3వేలు అందజేశారు. పరమేశ్ నాయుడుకు సత్యహశ్చంద్ర నాటకంలోని కాటి శ్రీను పాత్రతో మెప్పించి మూడో స్థానంలో నిలిచారు. ఆయనకు రూ.2 వేలు అందజేశారు.


టీజీ వెంకటేశ్‌తో కళాకారులు

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు బంగి శ్రీధర్ బెన్‌హర్, గురుస్వామి, శేషన్న, యశ్వంత్ హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా షేక్షావలి, జనరల్ సెక్రటరీగా అభిషేక్, కోశాధికారిగా శివశంకర్, మహిళా సెక్రటరీలుగా శ్యామల, వెంకటనర్సమ్మ, చంద్రకళ, విమల, గీత, కర్నూలు డివిజన్ సెక్రటరీగా శ్రావణ్ కుమార్, పత్తికొండ డివిజన్ సెక్రటరీగా గోపాల్, అసోసియేట్ ప్రెసిడెంటుగా సంజీవ రావు, మురళిధర్, రామకృష్ణ నాయుడు, మీడియా సెక్రటరీగా వెంకటనాయక్, వైస్ ప్రెసిడెంటుగా రాముడు, సోమేష్, వెంకట నాయుడు, నౌసన్న, విజయకుమార్‌ను ఎన్నుకున్నారు.


నూతనంగా ఎన్నికైన పంచాయతీ కార్యదర్శులు, సభ్యులు

నగరంలో రహదారులను బాగు చేయండి


కల్లూరులో వక్కెరవాగును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కల్లూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నగరంలో శిథిలావస్థకు చేరిన రహదారులను బాగుచేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు ఈ.పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం 33వ వార్డు కల్లూరు వక్కెర వాగు బ్రిడ్జి, ఆనంద్ థియేటర్ సమీపంలోని కేసీ కెనాల్ బ్రిడ్జి, బళ్లారి చౌరస్తా ఆంజనేయస్వామి విగ్రహం పక్కన సర్వీస్‌రోడ్డు దుస్థితిని పరిశీలించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో బస్సు సర్వీసులను దారి మళ్లించి వక్కెర వాగు మీదుగా పంపేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. బ్రిడ్జి గోడలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. ఆర్అండ్‌బీ, హైవే అధికారులు నగరంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

పీఆర్ క్వాలిటీ కంట్రోల్ ఇన్‌చార్జి డీఈఈగా భాస్కర్‌రెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి డీఈఈ భాస్కర్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): పంచాయతీ రాజ్ క్వాలిటీ కంట్రోల్-1 ఇన్‌చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా భాస్కర్ రెడ్డిని నియమిస్తూ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలునాయక్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ పని చేస్తున్న రవీంద్రారెడ్డి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ మేరకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేస్తున్న భాస్కర్‌రెడ్డికి డీఈఈగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించడంతో అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఈ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గిడ్డమూర్తి తదితరులు ఉన్నారు.

ఉల్లి రైతులను ఆదుకోవాలి

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉల్లి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామక్రిష్ణ ఆదివారం డిమాండ్ చేశారు. ఉల్లి క్వింటాల్‌కు రెండు వేల నుంచి మూడు వేల వరకు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఉల్లి పంటను కొనుగోలు చేయకుండ వెళ్లిపోయిన వ్యాపారస్తుల లైసెన్సులను రద్దు చేయాలని అన్నారు.

ఉల్లిగడ్డల పంపిణీ

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కేజీ గంగాధర్‌రెడ్డి సహకారంతో సిరి శ్రీదత్త పొదుపు గ్రూపు సభ్యులకు ఒక్కొక్కరికి 4కేజీల చొప్పున 500 మందికి ఉచితంగా ఉల్లిగడ్డలను పంపిణీ చేశారు. ఆదివారం మెప్మా ఆర్పీల సంఘం అధ్యక్షురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో 24వ వార్డు శ్రీరామ్‌నగర్ శ్రీదత్త కార్యాలయంలో పంపిణీ చేశారు. గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా, నిస్వార్థంగా 10 క్వింటాల్ ఉల్లిపాయలను లక్ష్మీనగర్ పొదుపు గ్రూపు సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీదత్త పొదుపు గ్రూపు సభ్యులు అధ్యక్షురాలు వి.రాధిక, ఎం.వాణిశ్రీ, కార్యదర్శులు బి.హైమావతి, కే.ఊర్మిల, గాండ్ల పద్మజ, మంజుల పాల్గొన్నారు.

పన్నులు చెల్లించండి

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ప్రజలు తమ ఆస్తి పన్నులు, కొళాయి చార్జీలు, అలాగే వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సు బకాయిలను సత్వరమే చెల్లించి వడ్డీ నుంచి విముక్తి పొందాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. సెప్టెంబరు 30, 2025లోగా చెల్లించే వారికి అపరాధ రుసుము నుంచి మినహాయింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పన్నులను పురమిత్ర యాప్, సమీప సచివాలయాలు, ఆన్‌లైన్ సేవా కేంద్రాలు, నగర పాలక కార్యాలయంలో చెల్లించే సౌకార్యం ఉందని కమిషనర్ వివరించారు.

ఆక్షేపనదారులకు జనరల్ నోటీసు

Order 1 Rule 8

మహారాజశ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కర్నూలు, (ఆ.ప్ర)

ఐ.ఎ.నెం.798/2025 ఇన్ ఓ.ఎస్.నెం.987/2025

1. **Kuruva Mallikarjuna,** S/o.Kuruva Maddileti, aged about 41 years, Hindu, Cultivation, resident of D.No.2-119, C.Belagal Village & Mdl, Kurnoool.
2. **Shaik Varala Bande Nawaz,** S/o. Shaik Varala Husenalam, aged about 47 years, Muslim, resident of D.No.4-258, West B.C.Colony, Gudur Village & Post. ... అర్జిదారులు / వాదులు

-Versus-

Chinthalamuni Rangaswamy Followers & Devotees
Represented by the following persons namely

1. **Ediga Rangaswamy Goud,** S/o. E.Chinna Narasappa Goud, aged about 60 years, Hindu, Cultivation and Managing the Chinthalamuni Rangaswamy Gudi, resident of D.No. 5-9-5-9, Sanjeevaiah Nagar, Gudur Village & Mandal, Kurnool District.
2. **Boya Moolageri Lakshmanna,** S/o. Boya Chakrapani,Hindu, Cultivation and Devotee of the Chinthalamuni Rangaswamy Gudi, resident of D.No. 12-129-7-7M-289, Gudur Village & Mandal, Kurnool District.
3. **Boya Patti Rangadu,** S/o. Gongegandla Pathi Karrenna, aged about 55 years, Hindu, Cultivation and Devotee of the Chinthalamuni Rangaswamy Gudi, resident of D.No. 12-15-5-5-40, East B.C.Colony, Gudur Village & Mandal, Kurnool District. ... రెస్పాండెంటు / ప్రతి వాదులు

(The defendants 1 to 3 are the Devotees & Followers, of the Chinthala muni Rangaswamy representing themselves as Devotees and the Followers and also representing the other followers & devotees of the Chinthalamuni Rangaswamy, Gudur Village & Mandal, Kurnool District.,)

జనరల్ నోటీసు

పై కేసులోని అర్జిదారులు / వాదులు 1 నుండి 3 అయిన ప్రతివాదులు వారు వ్యక్తిగతముగాను మరియు చింతలముని రంగస్వామి అనుచరులు మరియు భక్తుల తరఫున కూడ వాదుల యొక్క గూడూరు గ్రామంలోని సర్వే నెం. **832/2ఎ** లో వేయబడిన 1వ వాది యొక్క దావా 'బి' షెడ్యూల్‌లో చూపబడిన **8,9,10** ప్లాట్లు మరియు 2వ వాది యొక్క 'సి' షెడ్యూల్‌లో చూపబడిన **11వ** ప్లాటు మరియు 'డి' షెడ్యూల్‌లో చూపబడిన 12వ ప్లాట్లకు సర్వే నెం.**831** చెరువు కట్ట దారిగుండా పోవుటకు అడ్డుకుంటున్నారు కనుక పై అర్జిదారులు / వాదులు ఆర్డర్ 1 రూల్ 8 సి.పి.సి చట్ట ప్రకారము 1 నుండి 3 ప్రతివాదులను చింతలముని రంగస్వామి గురువు యొక్క అనుచరులుగా మరియు భక్తుల తరఫున రిప్రసెంటేటివ్‌గా చూపుతూ అర్జిదారులు / వాదులు దావా వేసియున్నారు. కావున ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టులో **22.09.2025వ తేదీన ఉదయం 10.30 నిమిషాలకు** హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల ఎటువంటి ఆక్షేపనదారులు లేరని భావించి మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా : **22.09.2025** **By Order**

వాదిపరం అడ్వకేట్

D.Yella Reddy, Advocate, D.No.: 45/26-B-20, 11nd Floor, Sri Rama Nilayam, Behind Nirmala Apartment, Ashok Nagar, Kurnool- 518005.



ఓర్వకల్లులో ఊరేగింపుగా వెళ్తున్న గణనాథులు


కర్నూలులోని కేసీ కెనాల్ వద్ద..


కర్నూలు నగరంలో ఎద్దుల బండిపై...


ఓర్వకల్లు: లడ్డూను వేలంలో దక్కించుకున్న భక్తుడు చలపతిరెడ్డి

గంగమ్మ ఒడికి పార్వతీ తనయుడు



ఘనంగా గణేశ్ నిమజ్జనం

కర్నూలు నగరంతో పాటు ఓర్వకల్లు, గూడూరు, సి.బెళగల్ మండలాల్లో గణేశ్ నిమజ్జనం ఘనంగా జరిగింది. ఐదు రోజుల పాటు వినాయకుడికి విశేష పూజలు చేసి ఆదివారం ఊరేగింపుగా ఆయా ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. యువకుల కేరింతలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. నగరంలో చిన్న విగ్రహాలను కేసీ కెనాల్‌లో నిమజ్జనం చేశారు. ఓర్వకల్లు, హుశేనాపురం విగ్రహాలను కాల్వబుగ్గ వెనుకభాగాన ఉన్న మినీ రిజర్వాయరులో నిమజ్జనం చేశారు. గూడూరు, పెంచికలపాడు, నాగులాపురం, మునగాల, మల్లాపురం గ్రామాల వినాయకులను సుంకేసులలోని కేసీ కెనాల్‌లో నిమజ్జనం చేశారు. కల్లూరు మండలం కొంగనపాడులో టీడీపీ నాయకుడు టి.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.


ఓర్వకల్లులో నృత్యం చేస్తున్న మహిళలు
కొంగనపాడులో
ఓర్వకల్లులో...
కారులో తరలివెళ్తున్న గణపయ్య


మట్టి గణపతితో చిన్నారి


గూడూరులో యువకుల చిందులు
హుసేనాపురంలో...
ప్యాలకుర్తిలో...
వెళ్లిరావయ్యా.. గణపయ్య

నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు

● ఈగల్ ఐజీ రవికృష్ణ


మాట్లాడుతున్న రవికృష్ణ

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగు సాధ్యమవుతుందని ఈగల్ ఐజీ రవికృష్ణ అన్నారు. నగరంలోని బుధవారపేటలో ఉన్న సుశీల నేత్రాలలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈగల్ టీం ఐజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నేత్రదానం ఆవశ్యకతపై ప్రచురించిన కరపత్రాలు ప్రతిజ్ఞ ఫారాలను ఆయన ఆవిష్కరించారు. మన దేశంలో ఏడాదికి లక్ష నేత్రదానాలను లక్ష్యంగా పెట్టుకోవాలని, నేత్రదానాన్ని ఒక ఉద్యమంగా తీసుకెళ్తే ప్రపంచమంతా మన వైపే చూస్తుందన్నారు అందుకే నేత్రదానంను అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో సుశీల నేత్రాలతో కలిసి నేత్రదానంపై పని చేస్తామన్నారు. సుశీల నేత్రాలయ మెడికల్ డైరెక్టర్ డా.పి.సుధాకర్‌రావు, కార్నియా స్పెషలిస్టు డా.రాఘవ ప్రీతమ్ మాట్లాడుతూ దేశంలో 1 లక్షల కార్నియాలు అవసరం కాగా, కేవలం 27వేల నేత్రాలను సేకరిస్తున్నాయని, 50వేల మంది కొత్తకార్నియా కేసులు వస్తున్నాయన్నారు. శ్రీలంక దేశం తరహాలోనే మన దేశంలో కూడా నేత్రదానం తప్పనిసరిగా చేయాలని కోరారు. కార్యక్రమంలో సుశీల నేత్రాల రెటినా సర్జన్ డా.నేహా సుధాకర్, సీనియర్ గైనకాలజిస్టు డా.ఎస్.సావిత్రి, డా.నేహా ఘోష్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఏఐటీఈఎఫ్ జాతీయ అధ్యక్షుడు బసవరాజు గురికర్ డిమాండ్ చేశారు. ఆదివారం పాండిచ్చేరిలోని అభిరామ్ కాన్ఫరెన్స్ హాల్లో అఖిల భారత ప్రాథమిక ఉపాధ్యాయ సమాఖ్య (ఏఐటీఈఎఫ్) జాతీయ కార్యవర్గ ముగింపు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఆప్టా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఏజీఎస్ గణపతిరావు, కాకి ప్రకాష్‌రావు హాజరయ్యారు. వీరిని పాండిచ్చేరి విద్యాశాఖ మంత్రి శ్రీనమశ్శివాయం, పబ్లిక్ వర్క్స్ మంత్రి కే.లక్ష్మినారాయణ శాలువ కప్పి సన్మానించారు.

ప్రజాసేవకు అధికారం మొదటి సోపానం

● రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య


మాట్లాడుతున్న పుల్లయ్య

కర్నూలు కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజాసేవకు అధికారం మొదటి సోపానమని, రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు సేవల ద్వారానే ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోతారని రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య అన్నారు. ఆదివారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలోగల సాహిత్యవేదిక సమావేశ హాలులో, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు కళారత్న పత్తి ఓబులయ్య రాసిన పద్య గ్రంథం 'పదవి మూలం ఇదం జగత్' పుస్తక ఆవిష్కరణ, సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రముఖ బాలల సాహిత్యవేత్త డాక్టర్ ఎం. హరికిషన్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుల్లయ్య మాట్లాడుతూ రచయిత పత్తి ఓబులయ్య ఇప్పటి వరకు 12 పుస్తకాలు రాశారని, సామాజిక స్పృహతో సమాజంపై ఒక కళాకారుడిగా, రచయితగా ఈపుస్తకాన్ని ఆయన ముందుకు తీసుకువచ్చారని అభినందించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సు చైర్మన్ వెంకటాచారి మాట్లాడుతూ తెలుగు భాషను పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రథమ భాషగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ తేటగీతి పద్యాలతో అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ పుస్తకం నిలుస్తుందన్నారు. ఈపుస్తకాన్ని కవియిత్రి డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని సమీక్షించగా, పుస్తకంలోని పద్యాలను గజల్ గాయకుడు మహమ్మద్ మియా, కె. బాలవెంకటేశ్వర్లు పాడి అలరింపజేశారు. కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం కార్యదర్శి సి. యాగంటీశ్వరప్ప, నగరపాలక మేనేజర్ చిన్నరాముడు, విశ్రాంత ఎమ్మార్వో మురారి శంకరప్ప, వీపీ గురుమూర్తి, కేవీ రమణ, గాండ్ల లక్ష్మన్న పాల్గొన్నారు. నగర బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పత్తి ఓబులయ్యను ఘనంగా సత్కరించారు.

బోధనకు మాత్రమే పరిమితం చేయాలి


స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన హసీనాబీని సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కోడుమూరు, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర సహ అధ్యక్షుడు సురేష్ కుమార్ అన్నారు. స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ నియమించి 30శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను విడుదల చేయాలని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై సెప్టెంబరు 8 నుంచి ప్రచార యాత్రను కొనసాగిస్తామన్నారు. 17నుంచి మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్యా రంగంలో పని చేయాలనే పట్టుదలతో ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా భర్త అబ్దుల్ సలీం సహకారంతో డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపిక అయిన హసీనాబీకి సన్మానం చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రవికుమార్, నవీన్ పాటి, హేమంత్‌కుమార్, దావీదు, జీవిత, యోహాను, నీలకంఠ, రామచంద్ర, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

యువత ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

కర్నూలు కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కోల్స్ సెంటినియల్ తెలుగు బాప్టిస్టు చర్చిలో 60వ యువజన ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చర్చి అసిస్టెంట్ డైరెక్టర్ బ్రదర్ రోహిత్ షబూయేల్ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక, ధార్మిక మార్గాన్ని అలవర్చుకొని సన్మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో యూత్ డైరెక్టర్ ఎలిజబెత్ భాస్కర్, చర్చి పాస్టర్లు రెవ. అనిల్‌కుమార్ శామ్యూల్, రెవ. జీవన్, యూత్ కమిటీ సభ్యులు స్టీఫెన్, అఖిలేష్, ఆకాశ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం వారు ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి.

వీఆర్‌పీఎస్ నగర అధ్యక్షుడిగా వెంకట నాయుడు

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి (వీఆర్పీఎస్) కర్నూలు నగర అధ్యక్షుడిగా డా.వెంకటనాయుడు నియమితులయ్యారు. ఆదివారం నగరంలో వీఆర్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. వీఆర్‌పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ వెంకట నాయుడుకు కండువా వేసి నగర అధ్యక్షుడిగా నియమించారు. కార్యక్రమంలో వీఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కప్పట్రాళ్ల మల్లికార్జున, జిల్లా నాయకులు టి.మురళి నాయుడు, గోతుల శేఖర్, బ్రాహ్మణదొడ్డి సర్పంచ్ బోయ దస్తగిరి, ముడుమాల మద్దిలేటి పాల్గొన్నారు.

రైతులను మోసం చేయవద్దు

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రైతులను డీలర్లు మోసం చేయవద్దని మానసిక వైద్యుడు సిరిగిరి జయారెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు వ్యవసాయ శాఖ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ వ్యవసాయ విస్తరణ సంస్థ (మేనేజ్) ఆధ్వర్యంలో డీలర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణాలో శిరిగిరెడ్డి జయారెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి మానసిక స్థైర్యాన్ని అందించాలని డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ రిటైర్డు జేడీ జయచంద్ర మాట్లాడుతూ క్రిమిసంహారక మందులు, ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే రైతులకు అమ్మాలని అన్నారు.

ఘనంగా గౌరు వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు


గౌరు వెంకటరెడ్డికి కేకు తినిపిస్తున్న టీడీపీ నాయకులు

కల్లూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, నందికొట్కూరు ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మాధవీనగర్‌లోని స్వగృహంలో గౌరు కేక్‌కట్ చేయగా టీడీపీ శ్రేణులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉలిందకొండ సింగిల్ విండో అధ్యక్షుడు ఈవీ.రమణ, కె.ధనుంజయ, శ్రీకాంత్,షేక్షా, విజయ్, వెంకటరమణ పాల్గొన్నారు.

● గౌరు పుట్టినరోజు సందర్భంగా 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ ఆర్.తిరుమలేశ్వరరెడ్డి, ఆర్.లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.

ఓర్వకల్లు: టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం కర్నూలు నగరంలోని మాధవీనగర్‌లోని నివాసంలో ఓర్వకల్లు మండల టీడీపీ నాయకులు తరలివెళ్లి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, నాయకులు చదువుల సుధాకర్ రెడ్డి, చంద్రపెద్దస్వామి, విశ్వేశ్వరరెడ్డి, సుధాకర్‌రావు, లక్ష్మికాంతరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, శ్రీనివాసులు, కాకి దేవేంద్ర, ఆకుల మహేష్, రామమద్దిలేటి టీడీపీ, జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

మార్షల్ ఆర్ట్స్‌తో క్రమశిక్షణ

కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మార్షల్ ఆర్ట్స్‌తో క్రమశిక్షణ అలవడునని తైక్వాండో కోచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. నగరంలోని కిడ్స్ వరల్డ్ పెద్ద పార్కులోని కొణిజేటి రోశయ్య కమ్యూనిటీ హాలులో తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ జరిగింది. చిన్నారులు విన్యాసాలు ప్రదర్శించారు. ఉచిత తైక్వాండో శిక్షణ ఇస్తున్నానని ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొనవచ్చని కోచ్ తెలిపారు. రఘు, సాత్విక్, హేమంత్, సాత్విక్ రెడ్డి, వంశీధర్, రామ కార్తిక, దక్షితలు ప్రతిభ చాటారనీ ఈ సందర్భంగా కోచ్ అభినందించారు.

గణేశ్ ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకలు

కర్నూలు కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నగరంలో ఏటా నిర్వహిస్తున్న గణేశ్ ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలసి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం పాతనగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మంటపంలోని గణేశుని టీజీ వెంకటేశ్ దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మంటప నిర్వాహకులు టీజీ వెంకటేశ్‌ను శాలువాతో సత్కరించి, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని అందజేశారు.

వ్యవసాయ అధికారిని నియమించాలి

హాలహర్వి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలానికి వ్యవసాయ అధికారిని నియమించాలని టీడీపీ నాయకుడు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మాట్లాడుతూ ఇటీవల బదిలీపై వచ్చిన వేదానంద అనారోగ్య కరాణాలతో సెలవులో వెళ్లిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమా కార్యక్రమాలు అమలు చేస్తున్నా ఏవో లేకపోవడంతో అవి అందడం లేదన్నారు. యూరియా సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు స్పందించి మండలానికి వ్యవసాయాధికారిని యమించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం


కార్మికులను సన్మానిస్తున్న శ్రీనివాస ఆచారి

ఆదోని టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మండిగిరి ప్రాంత పారిశుధ్య కార్మికులను మండిగిరి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస ఆచారి ఆదివారం సన్మానించారు. ఐదు రోజులుగా వినాయక మండపాల వద్ద శ్రమించి, పనులు నిర్వహిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉంచారని వారిని అభినందించారు.

కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి


గోపాల్‌ను సన్మానిస్తున్న కార్యదర్శులు

తుగ్గలి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు గోపాల్ అన్నారు. ఆదివారం కర్నూలులో పెండేకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్‌ను పత్తికొండ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో సన్మానించారు. అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటరమణ పాల్గొన్నారు.

నేడు ఉల్లి రైతుల కోసం ధర్నా

పత్తికొండ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉల్లి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం పత్తికొండలో ధర్నా చేయనున్నట్లు రైతుసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేంద్రకుమార్ అన్నారు. ఆదివారం మాట్లాడుతూ ఉల్లికి ప్రభుత్వం క్వింటానికి రూ.3 వేలు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్నూలు మార్కెట్‌యార్డులో గిట్టుబాటు ధర లేక ఉల్లిరైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.


సురేంద్రకుమార్

రాష్ట్రంలో సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

తుగ్గలి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు రైతు సంఘం నాయకుడు బాలన్న, మిద్దె రవి అన్నారు. ఆదివార జొన్నగిరిలో మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు చేసి, అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా రైతు సేవాకేంద్రాల్లో యూరియా స్టాక్ ఉంచామన్నారు. సర్పంచ్ ఓబులేసు, బలరాముడు, శేఖర్, రామచంద్ర, మల్లి ఉన్నారు.

వర్షంతో వంతెన ధ్వంసం

● మాచనూరు, అర్థగేరి గ్రామాలకు నిలిచిన రాకపోకలు


వరద ఉధృతికి ధ్వంసమైన వంతెన

హాలహర్వి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలం లోని మాచనూరు గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న పెద్దవాగుపై వంతెన కూలిపోయింది. వంతెన లేకపోవడంతో మాచనూరు, అర్థగేరి గ్రామ ప్రజలు వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తారు. వంతెన లేకపోవడంతో వాగుదాటాల్సి వస్తోందని, వాగులో నీరు ఉంటే రాకపోకలు బంద్ అవుతాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్ అధికారులు స్పందించి నూతన వంతెనను నిర్మించాలని కోరుతున్నారు.

పంట నష్ట పరిహారం ఇవ్వాలి


మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

మద్దికెర ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ప్రకటించాలని వైసీపీ నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, కృష్ణ యాదవ్, వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు అప్పులు చేసి పంటలు సాగుచేయగా, అధిక వర్షాలతో దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు.

వైభవంగా నిమజ్జనం




ఆదోనిలో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహాలు



ఆదోనిలో గణేశ్ నిమజ్జనం ఆదివారం నిర్వహించారు. ఇన్ని రోజులు పూజలు చేసిన భక్తులు విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనాన్ని వీహెచ్‌పీ నాయకులు, ఎమ్మెల్యే బీటీ నాయుడు ప్రారంభించారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో డీఎస్పీలు హేమలత, భార్గవి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.
- ఆదోని/ఆదోని అగ్రికల్చర్/ఆదోని రూరల్


పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ భార్గవి


విగ్రహాన్ని తెస్తున్న యువతి


వినాయక విగ్రహాలతో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ తదితరులు


విగ్రహాన్ని తరలిస్తున్న భక్తులు

ఉల్లి రైతు కన్నీరు

● ధర పతనంతో రైతు కుదేలు
● పెట్టుబడి కూడా రాదని ఆవేదన


రోడ్డుపై ఆరబెట్టిన ఉల్లిగడ్డలు

దేవనకొండ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉల్లి ధర పతనం కావడంతో రైతు కన్నీరు పెడుతున్నాడు. ప్రారంభంలో ఉన్న ధర దిగుబడి వచ్చిన అనంతరం పతనం కావడంతో రైతుకు దిక్కు తోచడం లేదు. మండలంలోని అలారుదిన్నె, తెర్నేకల్, కప్పట్రాళ్ల, మాచాపురం, పి.కోటకొండ, దేవనకొండ, పుల్లాపురం గ్రామాల్లో 3 వేల ఎకరాలకు పైగా ఉల్లి సాగు చేశారు. తీరా దిగుబడి చేతికందే సమయంలో ధర పతనం కావడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి..

ఉల్లి నారు నుంచి, సస్య రక్షణ చర్యలు, పురుగు మందుల నివారణకు, దిగుబడి కోసేందుకు ఎకరాకు దాదాపు రూ.లక్ష అవుతోందని రైతులు అంటున్నారు. గ్రేడింగ్ చేయడం, మార్కెట్‌కు తరలించడానికి ఖర్చులు అధికమవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

ధర పతనం..

ఉల్లి దిగుబడి చేతికందిన సమయంలో ధర పతనం కావడంతో రైతులు దిగాలు పడుతున్నారు. కిలో రూ.12ల ప్రకారం, క్వింటం రూ.1,200లుగా ధర చెల్లిస్తుండటంతో దిక్కుతోచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధర ప్రకారం తమకు పెట్టుబడి కూడా రాదని వాపోతున్నారు.

మూడెకరాల్లో సాగు చేశా



మూడెరాల్లో ఉల్లి సాగు చేశా. ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టాను. ధర పతనం కావడంతో పెట్టుబడి కుడా దక్కని పరిస్థితి. పెట్టుబడుల భారం పెరగడంతో రూ.3 లక్షల నష్టం వస్తుంది.
- సోమన్న రైతు, పుల్లాపురం

పంట నమోదు రసీదు తీసుకెళ్లాలి

రైతులు కర్నూలు మార్కెట్లో దిగుబడిని విక్రయించేందుకు వెళ్లేముందు స్థానిక రైతుసేవా కేంద్రంలో పంట నమోదు రసీదు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్సు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డు, మార్కెఫెడ్ ద్వారా కలుగోలు చేస్తారు. **- నాగ సునీల్ కుమార్, ఉద్యాన విస్తీర్ణ అధికారి, దేవనకొండ.**

మాజీ సర్పంచ్ మృతి

ఆలూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అంజనేయులు(78) ఆదివారం సాయంత్రం మృతిచెందారు. ఉపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందిన అనంతరం 2006లో సర్పంచ్‌గా గెలిచారు. ఆర్ఎంపీగా ప్రజలకు సేవలందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు., అనంతరం రెడ్‌క్రాస్ సభ్యుడిగా పనిచేసి గవర్నర్లు రంగరాజన్, ఎన్‌డీ తివారీ, రామేశ్వర ఠాకూర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. ఆయన మృతి పట్ల గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి మారెప్ప, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి, మాజీ జడ్పీటీసీలు దేవేంద్రప్ప, రాంభీంనాయుడు సంతాపం ప్రకటించారు. నిస్వార్థంతో ఆలూరు ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువరానివన్నారు.


అంజనేయులు(ఫైల్)

పచ్చని భూములను లాక్కుంటారా?

● రైతు సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య


రైతుతో మాట్లాడుతున్న రామచంద్రయ్య, నాయకులు

ఆలూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పచ్చని భూములను లాక్కొని పవర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తారా? అని రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలూరు మండలం మనెకుర్తి గ్రామంలో బాధిత రైతుల పొలాలను పరిశీలించారు. సాగుకు పనికిరాని భూముల్లో పవర్ గ్రిడ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్, వైసీపీ నాయకులు వీరభద్రారెడ్డి, వ్యవసాయ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ పాల్గొన్నారు.

15లోపు ఈక్రాప్ చేసుకోవాలి

తుగ్గలి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 15వ తేదీలోపు ఈక్రాప్ నమోదు చేసుకోవాలని ఏవో సురేష్ యాదవ్ సూచించారు. ఆదివారం మాట్లాడుతూ మండలంలో దాదాపు 66వేల ఎకరాల్లో సాగు చేయగా, 20వేల ఎకరాలు మాత్రమే ఈక్రాప్ చేశారని, మిగిలిన రైతులు కూడా నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాపక్ చేయకపోవతే ప్రభుత్వ పథకాలు అందవని సూచించారు.

గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తాం

తుగ్గలి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గిరిజన గ్రామాలన్నింటినీ అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సలహా మండలి సభ్యుడు వెంకటపతి అన్నారు. ఆదివారం సీపీ గుడిసెల తండాలో మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో రహదారులను నిర్మించి, తాగునీటి ట్యాంకులను నిర్మించామన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎస్టీ కార్పొరేషన్ రుణాలు విడుదల చస్తున్నామన్నారు. మైదాన ప్రాంతంలొ గిరిజనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇల్లు లేని వారికి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మిస్తామన్నారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే శ్యాంబాబు సహకారంతో నిధులు వస్తాయన్నారు.


వెంకటపతి

రైతుల భూములను లాక్కుంటే ఊరుకోం

● ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ● రైతుల నిరసనకు వైసీపీ నాయకుల మద్దతు


రైతులకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ఆలూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పవర్‌గ్రిడ్ పేరిట రైతుల సాగు భూములను లాక్కుంటే ఊరుకోమని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆలూరు మండలం మనెకుర్తి గ్రామంలో పవర్‌గ్రిడ్‌కు స్థలాలు ఇచ్చేది లేదంటూ రైతులు జాతీయ రహదారిపై తెలిపిన నిరసనకు మద్దతు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం సారవంతమైన భూములను బలవంతంగా లాక్కునే కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని, పవర్ గ్రిడ్ ఏర్పాటుతో మనేకుర్తి, కమ్మరచేడు వరకు రైతులు భూములను కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతే రైతులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. పవర్‌గ్రిడ్‌ను సాగుకు పనికిరాని భూముల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. అధికారులు రైతులను బెదిరించి, బలవంతం చేస్తే సహించబోమని హెచ్చరించారు. వైసీపీ రైతులకు అండగా ఉంటుందన్నారు. ఎంపీపీ రంగమ్మ, కన్వీనర్ మల్లికార్జున, నాయకులు మల్లికార్జునరెడ్డి, వీరభద్రారెడ్డి, నాగరాజు, వీరేష్, భాస్కర్, రామాంజినేయులు, గుర్రం హరి, గిరి, సోమశేఖర్, రాజు, వరుణ్ పాల్గొన్నారు.

పాఠశాలకు స్థలం ఇస్తామన్న దాతలు


దాత ప్రహ్లాదరెడ్డిని అభినందిస్తున్న ఎంఈవో-2 చిరంజీవిరెడ్డి

ఆలూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూసానహళ్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థలం ఇస్తామని కమ్మరచేడు గ్రామానికి చెందిన దాతలు ప్రహ్లాదరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి హామీ ఇచ్చినట్లు ఎంఈవో-2 చిరంజీవిరెడ్డి తెలిపారు. ఆదివారం ఇన్‌చార్జి హెచ్‌ఎం రాజశేఖర్‌రావు, గ్రామపెద్దలు వారిని అభినందించారు. గ్రామంలో ఉన్నత పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు చదువుకోడానికి ఢణాపురం, కమ్మరచేడు గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. స్థలం ఇచ్చేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమన్నారు.

పంట నష్టం నివేదిక పంపాం : ఏవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మద్దికెర, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వర్షాల ప్రభావానికి పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపామని ఏవో రవి తెలిపారు. ఆదివారం ఆంధ్రజ్యోతిలో 'కంది' పోయింది శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. కంది, వేరుశనగ, టమోటా, పత్తి పంటలను పరిశీలించి నివేదిక పంపామన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులు వాడితే కంది పంట కోలుకునే అవకాశం ఉందన్నారు. రైతులు అధిక మోతాదులో మందులు వాడవద్దన్నారు.


ఆలూరు-పెద్దహోతూరు రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అధ్వానంగా రోడ్లు

ఆలూరు, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ హయాంలో రహదారులు అధ్వానంగా మారాయని ఎమ్మెల్యే విరుపాక్షి ఆరోపించారు. ఆదివారం ఆయన ఆలూరు- పెద్దహోతూరు రహదారిని పరిశీలించారు. నామమాత్రపు మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రహదారిపై భారీ గుంతలు పడి బళ్లారి-కర్నూలు మార్గంలోని ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే ఆలూరు నుంచి ఆస్పరి వరకు నూతన రహదారిని నిర్మించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

ఉల్లి రైతులను ఆదుకుంటాం



గోనెగండ్లలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

గోనెగండ్ల, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి):ఉల్లి పంటను పండించిన రైతులకు గిట్టు బాటు ధర కల్పించేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, సహకార సంఘం చైర్మన్ రామాంజినేయులు, బేతాల బడేసా, కాంట్రాక్టర్ షేక్షా వలి, అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఉల్లి రైతుకు ఊరట కల్పించేందుకు గాను ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. క్వింటం రూ. 1200 ప్రకారం కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లి విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే మార్కెట్ యార్డు కు తీసుకు వెళ్లేపంట 2025 ఖరీఫ్ కింద పంటనమోదు చేసి ఉండాలని, బాగా క్యూరింగ్, గ్రేడింగ్ చేసిన ఉల్లిగడ్డలకు మత్రమే మద్దతు ధర లభిస్తుందని ఆటువంటి గడ్డలకు మాత్రమే క్వింటం రూ. 1200 ధర పలుకుతుందని తెలిపారు. కావున రైతులు జాగ్రత్తలు తీసుకోని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు రంగస్వామినాయుడు, మాజీ సర్పంచ్ రంగముని, మేకల మునెప్ప, శ్రీధర్, రాంపురం రఫీక్, రమేష్‌నాయుడు, అక్బర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ అచ్చకట్ల ఫక్రుద్దీన్, కడపల వెంకటేష్, పాల్గొన్నారు.

అనాథకు అంత్యక్రియలు

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : పూలే అంబేడ్కర్ సొసైటీ సభ్యులు అనాథ మృతదేహనికి(పోతి రవి 45)అంత్యక్రియలు జరిపారు. దైవదర్శనార్థం మంత్రాలయానికి వచ్చి.. బ్యాగ్‌పోయిందని ఓ హోటల్‌లో పనికి చేరిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా సదరు హోటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల దర్యాప్తులో మృతిడి వివరాలు తెలియకపోవడంతో ఎమ్మిగ నూరులోని పూలే అంబేడ్కర్ సొసైటీకి సమాచారం ఇవ్వగా పోస్టు మార్టం అనంతరం సొసైటీ సలహాదారు కమళే గణేశ్, ఉపాధ్యాక్షుడు రాము, వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న బీసీ స్మశాన వాటికలో అనాథ మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, వలిభాష, సోమశేఖర్ పాల్గొన్నారు.

బీమాతో కుటుంబానికి భరోసా



మృతురాలి కుటుంబానికి
చెక్కు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

ఎమ్మిగనూరు, ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): జీవిత బీమా తీసుకోవటంతో ఆ కుటుంబానికి భరోసా.. భద్రత ఉంటుందని ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ రామానుజన్ అన్నారు. మండల పరిదిలోని కే తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎస్‌బీఐ లైఫ్ పాలసీదారు మహాలక్ష్మి మృతి చెందటంతో ఆమె కుటుంబానికి మంజూరైన బీమా మొత్తం రూ. 4.75లక్షలు చెక్కును ఆదివారం ఆమె కుటుంబ సభ్యులకు బ్యాంకు అధికారులు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు చంద్రశేఖర్, ఏజెంటు ఆనందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పొలంలోనే ఉల్లి పంట..!



ఉల్లి పంటను పొలంలోనే వదిలేసిన దృశ్యం

పెద్దకడబూరు , ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఉల్లి చేయని మేలు తల్లి చేయదంటారు.. అలాంటి ఉల్లి నేడు రైతన్నల కంట కష్టాల నీటిని తెప్పిస్తోంది.. ఎన్నో ఆశలతో ఉల్లి పంటను సాగుచేస్తే ఈ ఏడాది రైతులకు నష్టాలను మిగిల్చింది. మండల పరిధిలోని రాగిమాన్‌దొడ్డి గ్రామంలో రైతు వెంకప్పస్వామి మూడు ఎకరాల్లో రూ.3లక్షల వరకు వెచ్చించి ఉల్లి పంటను సాగుచేశాడు. అయితే ఈ ఏడాది ఉల్లి క్వింటాళ్లు రూ.500లకు పైగా అడక్కపోవడంతో రైతన్నలు చేసేదిలేక పండించిన పంటను కాస్తా పొలాల్లోనే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉల్లిపంటను సాగుచేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉల్లిరైతులు కోరుతున్నారు.

యూరియా కొరత రానివ్వం: టీడీపీ



సహ కార సంఘం మండల అధ్యక్షుడు

నందవరం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా కొరత రానివ్వమని సహకార సంఘం మండల అధ్యక్షుడు దర్మాపురం గోపాల్, టీడీపీ మండల పార్టీ కన్వీనర్ కాశీంవలీలు తెలిపారు. ఆదివారం మండలంలోని జగ్గాపురం గ్రామంలో రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలలో మొదట యూరియాను నేరుగా రైతులకు అదజేయాలని అధికారులను ఆదేశించారన్నారు. దీంతో వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్‌తో కలసి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో 280 సంచులు యూరియాను రైతులకు అందజేశారు .పార్టీలకతీతంగా ప్రతి రైతుకు యూరియా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడంగం నరసింహులు, గట్టాల రంగన్న, దస్తగిరి, గోపాల్, ఈరన్న, తిమ్మప్ప, బీజేపీ నాయకులు చిన్నఈరన్న పాల్గొన్నారు.

సమస్యల వలయంలో పాఠశాల

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



పాఠశాలలో నిలిచిన నీరు



పాఠశాల ఆవరణంలో చెట్టుపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు

మంత్రాలయం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో ఎస్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలలో అన్ని సమస్యలే. వర్షం వస్తే చాలు.. ఆ పాఠశాల ప్రాంగణమంతా వరదనీటితో నిండి ఉంటుంది. పాఠశాలకు తాగునీరు అందించే విద్యుత్ మోటారు, విద్యుత్ స్టాటర్ స్థంభానికి అమర్చాల్సి ఉండగా.. చెట్టుకే అమర్చడంతో విద్యుత్ స్థంభంగా దర్శనం ఇస్తుంది. ఈ పాఠశాలలో 265 మందికి పైగా విద్యనభ్యసిస్తున్నారు. ఇక్కడ ఉపాధ్యాయుల కొరత వేధిస్తుంది. గతంలో మరుగుదొడ్లు నిర్మించారు గానీ, తలుపులు మరిచిపోవడంతో వాటిని రేకుల ద్వారా శాశ్వతంగా మూసేశారు. పాఠశాల ఆవరణంలో ఉన్న చెట్లను తగులాతూ విద్యుత్ వైర్లు వెళ్లడంతో ఆ చెట్టుకే విద్యుత్ మీటర్, స్టాటర్ అమర్చడంతో విద్యార్థులు విశ్రాంత సమయంలో వర్షాకాలంలో చెట్లను తాకితే.. విద్యుత్ షాక్‌కు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని విద్యార్థులు ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటున్నారు. జిల్లా ఉన్నత విద్యాధికారులు స్పందించి పాఠశాలలో ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించి విద్యుత్ ప్రమాదం నుంచి విద్యార్థులను కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అధికారులకు వివరించాం



పాఠశాలలోనే అనేక కష్టాలతో ఇబ్బందులు పడుతున్నామనీ, ఎంఈవోలకు పిర్యాదు చేశామన్నారు. వర్షం వస్తే చాలు పాఠశాల ఆవరణమంతా నీరు నిలిచి ఉదయం ప్రార్థన చేపట్టాలంటే ఇబ్బందిగా ఉంది. పాఠశాల ఆవరణంలోని చెట్టుకొమ్మలను తాకుతూ విద్యుత్ మీటరు, స్టాటర్ చెట్టుకే అమర్చడంతో దాన్ని ముట్టుకుంటే ఏమైనా ముప్పు వాటిల్లుతుందో భయం భయంగా ఉంటున్నాం. మహిళా ఉపాధ్యాయులకు, బాలికలకు నిర్మించిన మరుగుదొడ్లు నిర్మించారే గానీ, వాటికి తలుపులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలపై స్పందించి న్యాయం చేయాలి.

● వి.ప్రాణేష్ ఆచార్, హెచ్‌ఎం

భక్తులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి



ఎస్‌కే గురురాజారావుకు చెక్కును అందజేస్తున్న పీఠాధిపతి

మంత్రాలయం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠంలో విధుల్లో భాగంగా భక్తులకు సేవచేయడం అదృష్టంగా భావించాలని పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు అన్నారు. ఆదివారం జూనియర్ అసిస్టెంట్‌గా 44 ఏళ్లుగా పనిచేసి పదవి విరమణ పొందిన ఎస్‌కే గురురాజరావు, సతీమణి ఎస్‌కే వీణాభాయిలను ఘనంగా సన్మానించారు. స్వామీజీ గదిలో మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదవి విరమణ పొందే సమయంలో రూ.21 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి 44 ఏళ్లు భక్తులకు సేవలు, శ్రీమఠం అభివృద్ధికి తోడ్పాటునివ్వడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఉద్యోగి భక్తులకు సేవలు చేసినప్పుడే భగవంతునికి సేవచేసినట్లే అని అన్నారు. ఈకార్యక్రమంలో అబోడె హోటల్ మేనేజర్ రజనీకాంత్, మేనేజర్లు శ్రీపతిఆచార్, రవికులకర్ణి, ఐపీ నరసింహమూర్తి, సురేష్ కోణాపూర్ పాల్గొన్నారు.

పగిలిపోయిన కల్వర్టు



కల్వర్టు పగిలిపోయిన దృశ్యం

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గీతా నగర్‌లో నారాయణ, భాష్యం, కస్తూరి స్కూల్ సమీపంలో కల్వర్టు పగిలిపోయి దాదాపు సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.అక్కడ స్కూల్ ఉండడం వల్ల ఆ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. కల్వర్టు పగిలిపోవడం వల్ల ద్విచక్ర వాహనాదారులకు, సైకిళ్ళపై వచ్చే పిల్లలకు సమస్యగా మారింది. వర్షం వచ్చిందంటే నీరు నిలిచిపోయి గుంతలు కనపడక విద్యార్థులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టు పగిలిపోయి సంత్సరాలు గడుసున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీ వాసులు అంటున్నారు. పట్టణ మునిసిపాలిటి గ్రేడ్-1 గా అప్‌గ్రేడ్ అయినప్పటికి అభివృద్ధి పనులు మాత్రం జరగడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

రేపు రక్తదాన శిబిరం

మంత్రాలయం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలని జనసేన మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జి బీ లక్ష్మన్న అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కోసిగి, కౌతాళం, మంత్రాలయం, పెద్దకడబూరు మండలాల నుంచి జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ప్రతి జనసేన కార్యకర్త సైనికులుగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

పారిశుధ్య కార్మికుని కుటుంబాన్ని ఆదుకోండి

మంత్రాలయం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని మాలపల్లి గ్రామంలో పారిశుధ్య కార్మికునిగా పని చేస్తున్న తిక్కన్న కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ కోరారు. ఆదివారం పారిశుధ్య పనులు చేస్తుండగా.. గుండెపోటు రావడంతో తిక్కన్న (48) మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయారనీ అన్నారు. తిక్కన్నకు ఒక కొడుకు, కూతురు భార్య ఉందని తెలిపారు. పంచాయతీ తరుపున పారిశుధ్య కార్మికుడుగా పని చేస్తూ రోడ్లను శుభ్రం చేస్తున్న తిక్కన్న మృతి చెందడంతో ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

బైబై.. గణేశా...

● కోలాహలంగా నిమజ్జనం
● గంగమ్మ ఒడికి గణపయ్యలు
● ప్రశాంతంగా ముగిసిన వేడుకలు



తుంగభద్రమ్మ ఒడికి నిమజ్జనానికి వెళ్తున్న గణనాథులు



కోసిగిలో గణనాథున్ని
నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

మంత్రాలయం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో సాంప్రదాయ బద్ధంగా మేళతాళాలు, భక్తి పాటలతో గణనాథులను నిమజ్జనం చేయగా.. మరి కొంత మంది డీజేలు, టపాయకలు పేలుస్తూ, రంగులు చల్లుకుంటూ, ఈలలు, కేరింతలుతో ఐదు రోజులు పూజలందుకున్న గణనాథులను తుంగభద్రమ్మ ఒడికి చేరారు. ఆదివారం సాయంత్రం నుంచి రాఘవేంద్రపురం, రామచంద్రనగర్, ఓల్డ్ టౌన్ నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు ప్రత్యేక వాహనాల్లో భారీ ఊరేగింపు నిర్వహించి వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

కోసిగి: గత ఐదు రోజులుగా కోసిగితో పాటు ఆయా గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొలువుదీరిన గణనాథులు ఆదివారం 5వ రోజు కోసిగిలో గణేష్ నిమజ్జన వేడుకలు భక్తులు కోలాహలంగా నిర్వహించారు. కోసిగితో పాటు పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోసిగిలో కోసిగయ్య గుడిలో శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆలయ ఈవో సాయికుమార్ ఆధ్వర్యంలో అర్చకులు విష్ణు, ప్రసాద్, వినాయక మిత్ర మండలి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక మిత్ర మండలి సభ్యులు కోసిగయ్య దేవాలయంలో వినాయక నిమజ్జన వేడుకల్లో చిన్నారులకు కలశాలతో, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుతో తీసుకెళ్లారు. కోసిగిలోని కోసిగయ్య గుడి, మారెమ్మ దేవాలయం, కాళికాదేవి, గీతా మందిరం, బజార్, వాల్మీకి సర్కిల్, ఎన్టీఆర్ నగర్, ఈశ్వరస్వామి దేవాలయంల గణనాథులను ఆదివారం ఎస్‌ఐ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు భద్రతా ఏర్పాట్ల మధ్య నిమజ్జన వేడుకలు నిర్వహించారు. కోసిగయ్య గుడిలో లడ్డూ టెంకాయ వేలం పాటలో అంపయ్య, నాగరాజు దక్కించుకున్నారు.

వినాయకుడికి పూజలు



గణనాథుని దర్శించుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు, నాయకులు

మంత్రాలయం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఏర్పాటు చేసిన గణనాథులను టీడీపీ మండల అధ్యక్షుడు పన్నగ వెంకటేశ్వర్లు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం మంత్రాలయంలోని రామచంద్రనగర్, రాఘవేంద్రపురం, నాగలదిన్నెరోడ్డు, ఎంటీఆర్ లైన్, ఓల్డ్ టౌన్‌లోని ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకుని నగదు ప్రోత్సాహం అందించారు. అదే విదంగా మాజీ టీటీడీ బోర్డు సభ్యులు సీతారామిరెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, బొంబై శివ, సైట్ ఇంజనీర్ ఉబ్బ శ్రీనివాసులు, గణేష్ ఉత్సవ కమిటీలకు నగదు ఇచ్చి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుంకప్ప, యేబు, అండే హనుమంతు, నాగరాజు, నరసింహ, సున్నం రఘు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పీఠాధిపతికి పుష్పాభిషేకం



పీఠాధిపతికి ప్రసాదం అందిస్తున్న
టీటీడీ దాససాహిత్య స్పెషల్ ఆఫీసర్ ఆనందతీర్థ ఆచార్

మంత్రాలయం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులకు టీటీడీ వస్త్రం, ప్రసాదం, మంత్రాక్షితలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి ఊంజల మంటపం వేదికపై టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ ఆనందతీర్థఆచార్, అర్చకులు స్వామీజీకి పుష్పాలతో అభిషేకం చేసి సత్కరించారు. చాతుర్మాస దీక్షల్లో ఉన్న పీఠాధిపతికి ప్రతి ఏటా టీటీడీ నుంచి శ్రీవారి ప్రసాదం అధికారికంగా తీసుకొచ్చి స్వామీజీకి సమర్పించారు. ఈసందర్భంగా పీఠాధిపతి, ఆనందతీర్థ ఆచార్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం టీటీడీ అధికారులను, అర్చకులను శ్రీమఠం సాంప్రదాయ రీతిలో శేషవస్త్రం, మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మఠం మేనేజర్లు ఎస్‌కేశ్రీనివాసరావు, శ్రీపతిఆచార్, సురేష్‌కోణాపూర్, ఐపీ నరసింహమూర్తి, అనంతపురాణిక్,అనంతస్వామి, పవన్‌ఆచార్, వ్యాసరాజార్, జయతీర్థ ఆచార్, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఆర్టిస్టు మృతి



బండె నవాజ్ (ఫైల్)

కోసిగి ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మదర్ థెరిస్సా యూత్ అధ్యక్షుడు, సినీ రంగంలో ఇప్పుడిప్పుడే సినీ రంగంలో జూనియర్ ఆర్టిస్టుగా ఎదుగుతున్న సాతనూరు గ్రామానికి చెందిన బండే నవాజ్ అలియాస్ కిరణ్ కుమార్ (39) ఆదివారం ఎమ్మిగనూరులో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య ఈ మధ్యనే డీఎస్సీలో ఎస్‌జీటీ టీచర్‌గా ఎంపికైంది. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సామాజిక స్పృహ కలిగి ఉన్న నవాజ్ పలు సేవా కార్యక్రమాలు చేసి సాతనూరు గ్రామంతో పాటు కోసిగి మండలంలో మంచి పేరు సంపాదించుకున్నాడు.

● **నివాళి అర్పించిన మంచాల సొసైటీ చైర్మన్:** టీడీపీ పార్టీలో బందే నవాజ్ క్రియాశీలకంగా పని చేశాడనీ, ఈయన గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సోదరుడు టీడీపీ నాయకుడు మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి నవాజ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ఈయన వెంట టీడీపీ నాయకులు నాగేంద్ర, వెంకటేశ్, రామిరెడ్డి, నజీర్, తదితరులు ఉన్నారు.

మృత్యుపాశాలుగా.. విద్యుత్ తీగలు



వేలాడుతున్న విద్యుత్ వైర్లు



స్తంభాలకు బదులుగా కర్రలను ఏర్పాటు చేసిన దృశ్యం

కౌతాళం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రమైన కౌతాళంలోని వైఎస్‌ఆర్ నగర్ కాలనీ చూస్తే పేరుగొప్ప ఊరు దిబ్బలా ఉంది. కాలనీలో తాగునీటి సమస్య మొదలుకుని డ్రైనేజీ, సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో వర్షాకాలం వస్తే కాలనీవాసులు ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంగుతున్నారు. రాత్రి సమయాలలో కూడా కాలనీకి సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు తమ సమస్యలు ఏవరు వచ్చి తీరుస్తారోనని ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా కాలనీలో సుమారు 70 కుటుంబాలు నివసిసున్నాయి. కాలనీలో సరైన విద్యుత్ స్తంబాలు లేకపోవడంతో కాలనీవాసులు తమ ఇండ్ల నుంచి విద్యుత్ తీగలను విద్యుత్ స్తంభాలకు అనుసంధానం చేద్దామంటే కాలనీలో తగినన్నీ విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో కాలనీవాసులే కర్రలను అమర్చి విద్యుత్ తీగలను చుట్టుకున్నారు. తమ కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఎన్నో సార్లు పంచాయతీ అధికారులకు, విద్యుత్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ప్రయోజనం లేదని కాలనీవాసులు నజీర్, ఖాదర్, జిన్నావలి, రామలింగలు విలేకరులకు తెలిపారు. తమ కాలనీ సమస్యలకు చిరునామాగా మారిందని ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ సౌకర్యం లేదని రాత్రి సమయాలలో ఇండ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు ఉన్నాయని చుట్టూ ముళ్ళ కంపలు ఉండటంతో విషపురుగులు, పాములు ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో విద్యుత్ వైర్లు నేలకు తాకుతున్నాయని ఏదైన అనుకోని ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తమ కాలనీలో సరైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి నేలకు తాగుతున్న తీగలను సరిచేయాలని వారు కోరుతున్నారు.

ప్రయోజనం శూన్యం



తమ కాలనీలో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయి. తీగలను సరిచేయండని విద్యుత్ అధికారులకు ఎన్నోసార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు పట్టించుకోరని తెలిపారు. కాలనీలో విద్యుత్ తీగలను సరి చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడితే బాగుంటుంది.

- నజీర్, కాలనీవాసి